మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 45 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## మారిన పరీక్ష తేదీలు

- ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మే 24 నుండి జూన్3 వరకు మార్పు

హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ? ఖమ్మం? వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# భాజపా, భారాసలది కుమ్మక్కు రాజకీయం

- బడుగులపై మోదీ సర్జికల్ స్ట్రైక్స్
- రిజర్వేషన్ రహిత దేశంగా మార్చేందుకు కుట్ర
- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే యత్నం
- పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు
- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- అన్ని కులాల,మతాల సమానత్వమే కాంగ్రెస్ అజెండా
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ (ప్రజా మంటలు): అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు."ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారు" అని రేవంత్ ఆరోపించారు."రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదు? ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలి" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు.



దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై

## కాంగ్రెస్‌తో కలిసి నడుస్తాం

- ఎంపీ ఎన్నికల్లో మద్దతుగా పోటీ నుంచి సీపీఎం విరమణ
- బీజేపీని ఢీకొనేందుకు కలసి పోరాడాలని నిర్ణయం
- తమ్మినేని సీతారాంతో సీఎం రేవంత్ చర్చలు సఫలం
- తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం



హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేశి అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని

మిగతా 2లో..

## అమెరికాలో పోలీసుల దాష్టీకం

- పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలిపినందుకు మహిళా ప్రొఫెసర్ పట్ల అమానుష వైఖరి
- కిందపడేసి చేతులు వెనక్కి విరిచి బేడీలు వేసిన వైనం
- ఇంకో ఘటనలో పోలీసుల కాల్పుల్లో భారత సంతతి వ్యక్తి మృతి
- మరోఘటనలో నల్లజాతీయుడిని కిందపడేసి, మెడపై మోకాలితో అదిమిపెట్టి కర్కశత్వం
- తీవ్రఅస్వస్థతకు గురై.. చికిత్స పొందుతూ మృతిచెందిన వ్యక్తి



న్యూయార్క్ (ప్రజా మంటలు): అమెరికా వర్సిటీల్లో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా, పాలస్తీనాకు అనుకూలంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే అట్లాంటాలోని ఎమోరీ యూనివర్సిటీలో ఓ లేడీ ప్రొఫెసర్‌ను పోలీసులు కిందపడేసి ఆమె చేతికి బేడీలు(ఖతీనీటవబబనీతీ ఊజీనిటఇబీటటవట) వేశారు. ప్రొఫెసర్ కరోలిన్ ఫెలిన్ ను కింద పడేసి, ఆమె రెండు చేతులను హ్యాండ్‌కఫ్‌తో కట్టేశారు. విద్యార్థులను వదిలేయాలని ఆమె వేడుకున్నది. ఆ సమయంలో ఓ పోలీసు వచ్చి ఆమెను నెట్టేశాడు. ఇక ఆ తర్వాత మరో పోలీసు వచ్చి కిందపడేసి చేతులకు జిప్ వేశారు. నేను ప్రొఫెసర్‌ను అంటూ ఆమె అరిచినా పట్టించుకోలేదు. పాలస్తీనాకు అనుకూలంగా

మిగతా 3లో..



## ఎన్నికల ప్రచారంలో అపశృతి

- హెలికాప్టర్‌లో తూలి పడిపోయిన సీఎం మమత

కోల్‌కతా (ప్రజా మంటలు): పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి గాయపడ్డారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు హెలికాప్టర్ ఎక్కిన ఆమె అదుపుతప్పి తూలి కింద పడిపోయారు. ఈ మధ్యాహ్నం పశ్చిమ బర్ధమాన్ జిల్లాలోని దుర్గాపూర్ నుంచి దీదీ అసన్‌సోల్ వెళ్లేందుకు హెలికాప్టర్ ఎక్కారు. లోపలికి వెళ్లి సీట్లో కూర్చునే సమయంలో ఆమె బ్యాలెన్స్ కోల్పోయి కిందపడ్డారు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే సాయం చేశారు. ఈ ఘటనలో ఆమెకు స్వల్ప గాయమైందని, అయినప్పటికీ సీఎం తన ప్రయాణాన్ని కొనసాగించారని అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. అసన్‌సోల్ స్థానంలో తృణమూల్ (ఽఓఅ) నుంచి అలనాటి నటుడు,

మిగతా




## మా పథకాలు ఎందుకు ఆపేశారు?

- కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఆదరించాం
- తెలంగాణను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం.
- దశాబ్దాల కాంగ్రెసనలో మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..?
- అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్

నాగర్‌కర్నూల్ (ప్రజా మంటలు): బీఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహాసముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది.

మిగతా 2లో..

## ప్రజా నాడి




## హామీలు అమలుచేసేది కాంగ్రెస్ పార్టీనే

- గల్ఫ్ కార్మికులకు న్యాయం చేస్తాం - నిజామాబాద్ కాంగ్రెస్ ఎం పి అభ్యర్థి జీవన్ రెడ్డి..



ఆర్మూర్ ఏప్రిల్ 26 (ప్రజా మంటలు) : మోర్తాడ్ మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లో మహిళా లకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం కల్పించి, ఆరు గ్యారంటీ ల అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ నే అని అన్నారు. రు.500 లకే సిలిండర్ అందజేస్తు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా,బీడీ కార్మికులలో పీ ఎఫ్ ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్టు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆగస్టు లోగారెండు లక్షల రుణ మాఫీ చేయనున్నామని, రైతులకు విద్యుత్ భారం కాకూడదని ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని జె వన్ రెడ్డి అన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారా, సిలిండర్ 500 లకే ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి ఉపాధి కల్పించినం. పదేళ్ల కాలంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఎవరికైనా కేంద్ర ప్రభుత్వం కానీ, బియర్స్ ప్రభుత్వం కానీ పరిహారం అందించారా,గల్ఫ్ కార్మికులకు ఆదుకునేందుకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రు.5 లక్షలు అందిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయినా, నిరాశ పడక ఎప్పుడు ప్రజా సేవ చేస్తానని,కాంగ్రెస్ కు ఓటు వేసి,ఎం పీ గా ఆశీర్వ దించాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

మిగతా 2లో..

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

## భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం

## తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్27 (ప్రజా మంటలు):** విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.



## జగిత్యాలలో తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీ

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీ జరిగింది.జగిత్యాల పట్టణంలోని ఆదర్శ నగర్ లో శుక్రవారం రాత్రి తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీ జరిగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్కాడ్ తో ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. శేఖర్ రెడ్డి అనే ఇంటి యజమాని బీరువా పగుల కొట్టి అపహరించరు. ఇంకొక ఇంట్లో రూపాయలు 50,000 నగదును దుండగులు అపహరించినట్టు గుర్తించారు.

## బన్సీలాల్ పేట లో పజ్జన్న, తలసాని ల ప్రచారం



**సికింద్రాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పార్లమెంటరీ స్థానంలో బీఆర్ఎస్ గెలుపును కాంక్షిస్తూ శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తో కలసి బన్సీలాల్ పేట డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో నేతలకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ....బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటు వేసి, పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.... సామాన్య కార్యకర్త నుంచి ఈ స్థాయికి వచ్చిన తాను, తలసాని శ్రీనివాసయాదవ్ మంచి మిత్రలమన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడ నిధులు తేలేదని విమర్శించారు.
కిషన్ రెడ్డి కేవలం జై శ్రీరామ్, మోదీ పేర్లు చెప్పుకొని ఓట్లను అభ్యర్థించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇక దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం సిగ్గు చేటన్నారు. మరి కొద్ది రోజుల్లో నాగేందర్ ఎమ్మెల్యే పదవి కూడ ఊడబోతుందన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ పార్లమెంటరీ ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్ , బి.ఆర్.ఎస్. పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, శివజ్యోతీ (తీన్మార్ వార్తలు ఫేం సావిత్రి), స్కైలాబ్ యాదవ్, నాయకులు వెంకటేశం రాజు, శ్రీరాములు, శ్రీనివాస్, శివకుమార్, మల్లేశ్, సురేశ్, ప్రేమ్ కుమార్, అరుణ్ గౌడ్, ఏసూరి మహేశ్, అబ్బాస్, లంకరాజు, రజాక్, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్‌తో కలిసి నడుస్తాం

సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించు కున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు.భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించి నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

## మాయమాటలతో అధికారంలోకి వచ్చారు

## అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్ధబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# భాజపా, భారాసలది కుమ్మక్కు రాజకీయం

విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని



నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు.
'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

## మా పథకాలు ఎందుకు ఆపేశారు?

బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగరీథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో అపశృతి



ఎంపీ శతృఘ్నసిన్హా పోటీ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా మమతా బెనర్జీ నేడు ప్రచారం చేపట్టారు.కాగా.. గత నెల దీదీ తన ఇంట్లోనే జారిపడటంతో నుదుటిపై తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. మమత నుదుటి నుంచి రక్తం కారుతున్న ఫొటోను పార్టీ విడుదల చేసింది. ఆ తర్వాత తలకు కట్టుతోనే ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇక, 2023 జూన్‌లోనూ ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రతికూల వాతావరణం కారణంగా తీవ్ర కుదుపులకు లోనైంది. దీంతో అత్యవసరంగా హెలికాప్టర్‌ను ల్యాండ్ చేయగా.. అందులో నుంచి కిందకు దిగుతూ దీదీ గాయపడ్డారు. ఆమె మోకాలు, తుంటి లిగ్‌మెంట్లకు గాయాలయ్యాయి.

# మోడీని నమ్మి మోసపోయాం

- నోట్ల రద్దుకు సహకరించి తరువాత చెంపలేసుకున్నాం
- కాళేశ్వరంపై కేసీఆర్‌ను విచారణకు పిలిస్తే తప్పేముంది?
- ప్రభుత్వం చెప్పిన పథకాలకు ఇప్పటిదాకా ఒక్క రూపాయి ఇవ్వలేదు
- ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం
- భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్

**హైదరాబాద్ (ప్రజా మంటలు):** కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉ÷–దదెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 8 నుంచి 9 సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొంచం గట్టిగా ప్రయత్నిస్తే 12 సీట్లు గెలుస్తామని కేటీఆర్ చెప్పారు. ఓట్లు వేయకుంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తేస్తానని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి చాలా తెలివైనోడని, కావాలనే ఈటలను మునగ చెట్టు ఎక్కించారని అన్నారు. ఈటల రాజేందర్ ను ఇప్పటి వరకు రెండు సార్లు ఓడించామని, మూడో సారి కూడా ఓడిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఓడిపోతున్నామని అర్థమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉ÷–దదెర పథకాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ లీడర్ల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వాళ్లు మళ్లీ వస్తామన్నా తమ పార్టీలోకి రానివ్వబోమని చెప్పారు. ఏపీలో తమకున్న సమాచారం మేరకు వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతున్నదని అన్నారు. హరీశ్ రావు రాజీనామా సవాల్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఒట్లు ప్రమాణాలు కాదని సవాల్ ను స్వీకరించాలని అన్నారు. దమ్ముంటే హరీశ్‌రావు సవాల్‌కు రేవంత్ రెడ్డి స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు.. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోసం పార్ట్–1 జరిగింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మోసం పార్ట్ –2 కొనసాగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడు. నేతి బీరకాయలో నెయ్యి ఉండని తీరుగానే రేవంత్ రెడ్డి మాటల్లో నిజాయితీ ఉండదు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన పార్టీకే రేవంత్ రెడ్డి కట్టుబడి లేడు. ఆయన ఏ సవాల్‌కు కట్టుబడి ఉన్నాడో చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మాకు రాజకీయ ప్రత్యర్థులే. ఈ రెండు పార్టీలు చేసిన ద్రోహానికి దేశానికి ఎంతో నష్టం జరిగింది. అందుకే కాంగ్రెస్, బీజేపీలను తిరస్కరించి ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. కాంగ్రెస్‌కు బీజేపీని ఎదుర్కొనే శక్తి లేదు బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉంది. బీజేపీని ఎదుర్కొనే శక్తి లేకనే రాహుల్ గాంధీ ఉత్తర భారతదేశం నుంచి కేరళకు పారిపోయిండు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఒత్తిడి చేసిన ఎదుర్కొని బీజేపీని తట్టుకుంటున్నది ప్రాంతీయ శక్తులే. ఒకనాడు ఎన్టీ రామారావు భారతదేశం అనే పార్టీ పెట్టాలనుకున్నాడు. కానీ ఆయన శిష్యుడు కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టాడు. ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో అయినా విస్తరించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. ప్రస్తుతానికి తెలంగాణలో పూర్వ వైభవం సంతరించుకోవటానికి కష్టపడుతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.



హామీలపై మాట నిలుపుకోని కాంగ్రెస్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆపద మొక్కులు మొక్కుతున్నాడని, ఇచ్చిన మాట నిలుపుకోలేని అసమర్థ నాయకుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆయన ఒట్లను వింటున్న దేవుళ్లు భయంతో పారిపోతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కేటీఆర్ పేర్కొన్నారు. తాను ఇంఛార్జ్ ఉన్న దగ్గర ఓడిపోతే పరువు పోతుందని రేవంత్ రెడ్డి ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులవి చిల్లర, ఉద్దెర మాటలు. ప్రభుత్వం చెప్పిన పథకాలకు సంబంధించి ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా ఎవరి ఖాతాలోకి చేరలేదు. రూ. 500 బోనస్, నాలుగు వేల పెన్షన్, రైతు కూలీలకు రూ. 12,000, కౌలు రైతులకు రైతు భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వీటిలో ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు. ప్రజలందరికీ కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అర్థమైంది. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలంతా మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడాలి. దేవుళ్ళ సాక్షిగా ఒట్లు పెట్టి ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. ఆగస్ట్ 15న రుణమాఫీ అని మరోసారి రైతులను మోసం చేసే పని పెట్టుకున్నాడు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు అని కేటీఆర్ గుర్తు చేశారు.

ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్27 (ప్రజా మంటలు):** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంద. ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి చెందారు. వీరి కారు సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలోని బ్రిడ్జ్ మీదకు రాగానే అదుపు తప్పి బ్రిడ్జి మీద నుంచి 20 అడుగుల పైకి ఎగిరి ఎదురుగా ఉన్న చెట్లను ఢకొ?ట్టిడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనలో గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందినటువంటి రేఖాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ మృతి చెందారని.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## అమెరికాలో పోలీసుల దాష్టీకం

కొలంబియా యూనివర్సిటీలో తొలుత నిరసన ప్రదర్శనలు ప్రారంభం అయ్యాయి.

**అమెరికాలో పోలీసుల కాల్పులు.. భారత సంతతి వ్యక్తి మృతి**

అమెరికాలోని శాన్ ఆంటోనియోలో జరిగిన పోలీసు కాల్పుల్లో భారత సంతతి వ్యక్తి సచిన్ సాహు (42) ప్రాణాలు కోల్పోయారు. అరెస్టు సమయంలో సాహు తమను అడ్డుకొనేందుకు ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. ఈ నెల 21న ఈ సంఘటన జరిగింది. ఓ మహిళపై దాడి జరిగిందన్న ఫిర్యాదుతో పోలీసులు సాహు ఉంటున్న ప్రాంతానికి చేరుకున్నారు. ఓ 51 ఏళ్ల మహిళను సాహు ఉద్దేశపూర్వకంగా వాహనంతో ఢీకొని పారిపోయినట్లు తెలుసుకున్నారు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. కొన్ని గంటల అనంతరం ఘటనా స్థలానికి నిందితుడు చేరుకున్నారన్న సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆ సమయంలో తన బీఎండబ్ల్యూ ఎస్‌యూవీ వాహనంతో సాహు పోలీసులను ఢీకొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఓ పోలీసు అధికారికి గాయాలయ్యాయి. మరో అధికారి కాల్పులు జరిపారు. దీంతో సంఘటనా స్థలంలోనే ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సాహు ప్రాణాలు కోల్పోయారు. బైపోలార్ డిజార్డర్‌తో సాహు బాధపడుతున్నట్లు ఆయన మాజీ భార్య గోల్డ్‌స్టీన్ తెలిపారు.

**కిందపడేసి, మోకాలితో అదిమిపెట్టి.. అమెరికాలో పోలీసుల కర్కశత్వం**

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. ఒక నల్లజాతీయుడిని కిందకు పడేసి, మెడపై మోకాలితో అదిమిపట్టడంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించి ఒహైయో పోలీసుల బాడీకామ్ దృశ్యాలు వెలుగులోకి రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడు పేరు ఫ్రాంక్ టైసన్ (53). అతడు కారు ప్రమాదం కేసులో అనుమానితుడు. ప్రమాదం అనంతరం ఒక బార్‌లోకి పారిపోయాడని పెట్రోలింగ్ అధికారులు గుర్తించారు. ఫ్రాంక్‌ను అదుపులోకి తీసుకొనే క్రమంలో అతడికి, పోలీసులకు మధ్యవాగ్వాదం జరిగింది. వారు తనను చంపడానికి వస్తున్నారంటూ టైసన్ కేకలు వేయడం ఆ వీడియో వినిపిస్తుంది. ఆ తర్వాత పోలీసులు అతడిని కిందకు పడేసి, చేతికి బేడీలు వేశారు. ఒక అధికారి అతడి మెడపై మోకాలితో అదిమిపట్టాడు. "నాకు ఊపిరాడటం లేదు" అని అతడు మొత్తుకుంటున్నా వినిపించుకోకపోగా.. అరవొద్దు అంటూ గదమాయించాడు. కొద్దిసేపటికి టైసన్‌లో ఎలాంటి చలనం కనిపించడం లేదని వారికి అర్థమైంది. దాంతో పోలీసులు అతడికున్న బేడీలు తీసి, సీపీఆర్ చేశారు. తర్వాత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం అతడు చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనపై పోలీసులు విచారణకు ఆదేశించారు. అలాగే ఆ అధికారుల్ని సెలవులో పంపించారు. కాగా.. 2020లో మినియాపోలిస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో–అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉ ఓ పోలీసు దాడి చేసి అతడి మెడను మోకాలితో అదిమిపట్టాడు. దీంతో ఊపిరాడక జార్జ్ మృతిచెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. ఫ్లాయిడ్ మరణానికి జాతి వివక్షే కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి.

# కేజ్రీవాల్ ఆరోగ్యం బాగానే ఉంది

- ఎయిమ్స్ మెడికల్ బోర్డు
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన డాక్టర్ల బృందం

**దిల్లీ (ప్రజా మంటలు):** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. టైప్–2 డయాబెటీస్‌తో బాధ పడుతున్న ఆయన ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ క్రమంలోనే కోర్టు ఆదేశాల మేరకు ఎయిమ్స్ కు చెందిన ఐదుగురు సభ్యుల మెడికల్ బోర్డు శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దాదాపు అరగంట పాటు ఎయిమ్స్ వైద్యులు సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. "కేజ్రీవాల్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న మందులనే కొనసాగించాలని మెడికల్ బోర్డు సూచించింది. మెడిసిన్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో పాటు ఆయనకు రెండు యూనిట్ల ఇన్సులిన్ డోసును కొనసాగించాలని తెలిపింది" అని సదరు వర్గాలు వెల్లడించాయి. వారం తర్వాత ఈ బృందం సీఎంను మరోసారి పరీక్షించనున్నట్లు పేర్కొన్నాయి. తన వ్యక్తిగత వైద్యుడితో రోజూ వీడియో మాధ్యమంలో సంప్రదించే అవకాశాన్ని కల్పించాలని ఇటీవల కేజ్రీవాల్ దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీన్ని ఈడీ వ్యతిరేకించింది. ఆరోగ్య కారణాల కింద బెయిల్ పొందేందుకే చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటున్నారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. దీనిపై



వాదనలు విన్న న్యాయస్థానం.. కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చింది. అయితే, ఆయనకు క్రమం తప్పకుండా ఇన్సులిన్ అవసరమా?, ఇతర ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా? అని పరీక్షించేందుకు వైద్యుల కమిటీని ఏర్పాటుచేయాల్సిందిగా దిల్లీ ఎయిమ్స్‌ను ఆదేశించింది. ఈ కమిటీ తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని పరీక్షించింది.

## నాగురించి మాట్లాడేముందు మావాళ్లను ఎదుర్కోండి

**- హిమంతకు ఖర్గే కౌంటర్**

**దిల్లీ (ప్రజా మంటలు):** తమ మేనిఫెస్టో గురించి వివరించేందుకు ప్రధాని మోదీతో భేటీకి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల సమయం అడిగిన సంగతి తెలిసిందే. దీనిని ఉద్దేశించి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ చేసిన వ్యాఖ్యలకు ఖర్గే ఘాటుగా బదులిచ్చారు. ఇంతకీ విషయం ఏంటంటే..? అస్సాంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.."నేను మోదీతో మాట్లాడాను. సీఎంతో కాదు. నేను రాజ్యసభలో ప్రతిపక్ష నేతను. నేను లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించాను. పార్లమెంటరీ వ్యవహారాలపై నాకు అవగాహన ఉంది. మరి అప్పుడు నా ప్రత్యర్థి మోదీనే కదా. నేను ఆయనతో మాట్లాడతాను. మధ్యలో ఈయన (హిమంత) ఎందుకు బాధ పడుతున్నారు. ఇక్కడ మా వాళ్లను ఎదుర్కొని, నా గురించి మాట్లాడితే బెటర్" అని ఖర్గే చురకలు అంటించారు. ఇటీవల మోదీకి ఖర్గే లేఖ రాసిన సంగతి తెలిసిందే. అలాగే భేటీకి సమయం అడిగారు. దానిపై హిమంత స్పందిస్తూ.." ప్రధాని మోదీకి ఇంగ్లీష్ వచ్చు. మీరు మేనిఫెస్టోను హిందీ, ఇంగ్లీష్‌ల్లో విడుదల చేశారు. మరింక కలిసి మాట్లాడటం ఎందుకు..? ఈ సమయంలో ఖర్గే, భాజపా మధ్య సమావేశం ఎందుకు..? ఒకవేళ ఆయన భాజపాలో చేరాలనుకుంటే.. రావొచ్చు. నేను ఆయన ఇంటికి వెళ్లి, రక్షణగా ఉంటాను. లేకపోతే.. మోదీతో భేటీ అవసరం ఏముంది" అని ప్రశ్నించారు. సంపద పునఃపంపిణీ, మంగళసూత్రం, వారసత్వ పన్ను.. తన ప్రసంగాల్లో ఈ పదాలను ఉపయోగించి ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై హస్తం పార్టీ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. ఈ సమయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీకి లేఖ రాశారు. "మీ ప్రసంగాలకు మీ సొంత వ్యక్తులు కొట్టే చప్పట్లు చూసి, మోసపోకండి. మీ మాటలతో నిరాశకు గురైన కోట్లాది మంది ప్రజల అభిప్రాయాలను మీ దరి చేరనివ్వడం లేదు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.




# మణిపూర్‌లో మళ్లీ అలజడి

**- సీఆర్పీఎఫ్ శిబిరంపై మిలిటెంట్ల తూటాల వర్షం**

**ఇంఫాల్ (ప్రజా మంటలు):** జాతుల మధ్య వైరంతో గతేడాది అట్టుడుకిపోయిన ఈశాన్యం రాష్ట్రం మణిపుర్‌లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. బిష్ణుపుర్ జిల్లాలో భద్రతా సిబ్బంది క్యాంప్‌పై మిలిటెంట్లు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు సీఆర్పీఎఫ్ సిబ్బంది అమరులయ్యారు. లోక్‌సభ ఎన్నికల రెండో విడతలో భాగంగా అవుటర్ మణిపుర్ స్థానానికి శుక్రవారం పోలింగ్ జరిగింది. నరన్‌సైనా ప్రాంతంలో ఓటింగ్ విధుల్లో పాల్గొన్న సీఆర్పీఎఫ్ సిబ్బంది నిన్న రాత్రి ఇక్కడి ఇండియా రిజర్వ్ బెటాలియన్ (ఎఖీఃని) క్యాంప్ వద్ద బస చేశారు. అయితే, అర్ధరాత్రి దాటిన తర్వాత వీరిపై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. భద్రతా సిబ్బంది శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కొండల ప్రాంతం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అర్ధరాత్రి 12.30 గంటల తర్వాత మొదలైన కాల్పులు దాదాపు 2.30 గంటల వరకు సాగాయి. క్యాంప్‌పైకి మిలిటెంట్లు బాంబులు కూడా విసిరారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ బలగాలు మిలిటెంట్లపై ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సర్కార్, హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం అటవీప్రాంతంలో నక్కిన మిలిటెంట్ల కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# ఇవిఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిందే తప్ప వెనకడగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అదికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శిం చారు. అలాగే మళ్లీ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు. ఈవీఎంలమీద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం–వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం. ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది.ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిందనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థమీద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎంలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడింది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏమీ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

# పేదరికానికి చింతించవద్దు

నాగారం గ్రామంలో శివయ్య ఉన్నాడు. ఆయన భార్య గౌరి. వీరికి గణేష్ అనే కొడుకు ఉన్నాడు. వీరిది రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబం. అలాగే ఉత్తమ కుటుంబం. శివయ్య, గౌరీలు రోజు కైకిలి పోతారు. కూలీ దొరుకకపోతే ఆరోజు వారింట్లో పూట గడువదు. గణేష్ 2వ తరగతి చదువుతున్నాడు.

బడిలో బ్యాగ్ కూడా లేదనీ తోటివారు గణేషుని వెక్కిరిస్తారు. ఇంటికి వచ్చి తల్లితో చెబుతాడు. గౌరీ నేను కూలీ పోయి పైసలు తెచ్చినంక బ్యాగు కొనిస్తానంటుంది. బుదరకించి తెల్లవారి బడికి పంపుతుంది. తన కుటుంబం పేదరికానికి బాధపడి మళ్ళీ ధైర్యం తెచ్చుకుంటుంది.

ఒకరోజు బడిలో తోటి విద్యార్థులు గణేషును గేలి చేస్తారు. చినిగిన పాత బట్టలు వేసుకున్నాడనీ నవ్వుతూ అవమానిస్తారు. గణేష్ బిగ్గరగా ఏడుస్తాడు.

ఇంటికి వచ్చిన గణేష్ ఏడుస్తూ మూలన కూర్చుంటాడు. శివయ్య ఏమైందిరా అని అడుగుతాడు. గణేష్ ఏంగాలేదుపో అని ఏడుస్తూ అంటాడు. తల్లి గౌరీ గణేష్ దగ్గరకు వచ్చి ఏడువద్దు నాయనా అంటుంది. ఎందుకు ఏడుస్తున్నావనీ అడుగుతుంది. గణేష్ దుఃఖంతో నన్ను బడిలో బట్టలు చినిగినవనీ ఎక్కిరిస్తున్నారు అంటాడు. బుక్కులు, పెన్నులు,చెప్పులు సరిగా ఉండవనీ హేలన చేస్తున్నారు. నేను బడికి పోను అంటాడు గణేష్.

తల్లి గౌరీకీ దుఃఖం వస్తుంది. గణేషుని తన ఒళ్ళోకి తీసుకుని ఏడుస్తుంది. కానీ ధైర్యం తెచ్చుకుంటుంది. నాయనా గణేష్ ఎవరో



అన్నారనీ, గేలి చేశారని బాధపడవద్దు. మనము పేదవారమనీ చింతించవద్దు. ఆత్మగౌరవం కలిగి ఉండాలి. ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి. బాధపడుతూ కూర్చోవద్దు. నువు చక్కగా చదువుకో , కష్టపడి ఇష్టపడి చదువుకో. భవిష్యత్తులో నీవు అనుకున్నది సాధిస్తావు అని చెపుతుంది.

ఇంకా, నిన్ను వెక్కిరించినవారే నిన్ను మెచ్చుకుంటారు. కలెక్టర్ కూడా కావచ్చు. ఉన్నతంగా బతుకుచ్చు . మనలాంటి పేదలకు సేవలందించవచ్చు. ఇప్పుడు పెద్ద హోదాలో ఉన్న వాళ్ళు ఒకప్పుడు కష్టపడి పైకి వచ్చినవారే అని ఓదారుస్తూ చెబుతుంది.

గణేష్ తల్లి గౌరీ చెప్పిన మాటలకు ప్రేరణ పొందుతాడు. అప్పటినుండి ఆత్మగౌరవంతో మెదులుతాడు. ఎవరు వెక్కి రచించినా పట్టించుకోడు. కలెక్టర్ కావాలని కలలు కంటాడు. వినయ విధేయతలతో మెదులుతాడు. గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తాడు.

చక్కగా చదువుకుని కలెక్టర్ అవుతాడు. తనలాంటి కుటుంబాలకు చదువు నందిస్తాడు. పేదలకు, సమాజానికి సేవలందించి అందరి మెప్పు పొందుతాడు. ఆదర్శంగా జీవిస్తాడు. అమ్మా నాన్నలను చక్కగా చూసుకుంటాడు.

డా.వాసరవేణి పరశురాం,
బాలసాహిత్య రచయిత,
సింగారం, సిరిసిల్ల,9492193437




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నర సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com



# రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

## కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు

**పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం - పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని**

ఖమ్మం,ఏప్రిల్27(ప్రజామంటలు):



ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లళెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయ కులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్,విక్రమ్,జబ్బార్,నవీన్‌రెడ్డి, అధికసంఖ్యలోకాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..
# పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

ఖమ్మం,ఏప్రిల్27(ప్రజామంటలు):

అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘురాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వ్డడెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

**ఏప్రిల్ 28.. అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం**



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

ప్రతి ఏటా ఏప్రిల్ 28 న ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం' (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్ కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని 'గల్ఫ్ అమరుల దినోత్సవం' (గల్ఫ్ మార్టియర్స్ డే) గా నిర్వహిస్తున్నారు.




దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు.
ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి.

విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు.

2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి.
శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి.
ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది.
తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు.
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని,
గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# నన్ను గెలిపిస్తే మీ గొంతుకగా పార్లమెంటులో ప్రశ్నిస్తా...

## బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ - ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**

కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతానని బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిపి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆయన వాకర్స్ ని కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని తెలంగాణ అభివృద్ధి చెందింది కూడా కేసీఆర్ హయాంలోనే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు సొంతంగా ఏ నిర్ణయాలు తీసుకోలేరని అభివృద్ధి జరగాలంటే అది ఒక్క బిఆర్ఎస్ తోనే సాధ్యమని మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో తనను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకను అవుతానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు వినోద్ కుమార్ ఉదయాన్నే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకొని అక్కడ వాకర్స్ తో మాట్లాడుతూ సరదాగా గడిపారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ఉన్నత విద్యా చదువుకున్న గొప్ప వ్యక్తి వినోద్ కుమార్ అని అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంటు మరింత అభివృద్ధి చెందుతుందని గతంలో వినోద్ కుమార్ ఆధ్వర్యంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని బిజెపి ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చేసింది ఏమీ లేదు అని



ఆయన అన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే బురదలో వేసినట్టే అని అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతుక కావాలని అలాంటి సత్తా వినోద్ కుమార్ కు ఉన్నదని ఆయన అన్నారు. అనంతరం గ్రౌండ్ ని చూసి త్వరలోనే వాకర్స్ కు ఎలాంటి ఇబ్బంది జరగకుండా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలో నడుస్తూ అందరిని పలకరిస్తూ ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, పిఏసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, భోగం వెంకటేష్, బచ్చు మాధవి శివశంకర్, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు కడవెరుగు మమత మోహన్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో ఎం.ఎస్.ఆర్. వర్ధంతి

**జమ్మికుంట ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ, మాజీ పిసిసి అధ్యక్షులు దివంగత నేత ఎం. సత్యనారాయణరావు(ఎంఎస్ఆర్) 3వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కాకాతీయ బిల్డింగ్ సర్కిల్ వద్ద జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో యం. సత్యనారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.... ఎంఎస్ఆర్ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా, ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు చేసి తెలుగుదేశం ప్రభుత్వాన్నీ గద్దె దింపి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్. రాజశేఖర్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడంలో కీలక పాత్ర పోషించారు. అంతటి మహనీయుడు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరం. యువత ఎంఎస్ఆర్ ని ఆదర్శంగా తీసుకొని అతని అడుగు జాడల్లో నడువాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, దిడ్డి రాము, శ్రీపతి నరేశ్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చిన్నింటి నాగేంద్ర, మైస మహేందర్, కాగితం శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, చిలువేరి రాజమౌళి, గుర్రపు మురళి, గడ్డం దిక్షిత్, రోమాల రాజ్కుమార్, మైస సురేష్, గుర్రపు ప్రవీణ్, మైస రవి, ఇల్లందుల శివ, ఉపేందర్, కైలాసకోటి మహేందర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి ప్రమాదం బిజెపి పార్టీ

## ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కావ్య

**వేలేరు ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మే 13వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. ఓటు వేసే ముందు ఆలోచన చేయాలి.



10 సంవత్సరాలు భారత దేశం ఇబ్బందుల్లో ఉంది.ప్రజలకు స్వేచ్ఛ లేకుండా ఉంది.

400 సీట్లు కావాలని విష ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో హిందువులు, ముస్లిం లు అని ప్రచారం చేస్తున్నారు.

మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తాం. రిజర్వేషన్లు ఎత్తేవేస్తాం అని బీజేపీ పార్టీ మాట్లాడుతుంది. మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ఆలోచన చేయాలి. భారత రాజ్యాంగం మారుస్తామని, మాట్లాడేవారికి గుణం పాఠం చెప్పాలి. పరీక్షల సమయంలో ఉన్నట్టు ఉన్నాము. దేశంలో దళితులపై దాడులు,అత్యాచారాలు, ముస్లింలపై, బిసిలపై దాడులు పెరిగాయి. దేశంలో మత తత్వ పార్టీ కులాలు మతాలను రెచ్చ గొడుతున్నారు. కేంద్రంలో బీజేపీ విద్య, వైద్యంలో అమలు చేయకుండా ఉన్నారు. దేశంలో విద్య, పరిశ్రమలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నే ఏర్పాటు చేశారు. దేశంలో ప్రభుత్వం రంగ ఉద్యోగాలు ఎత్తివేస్తున్నారు.అనేక సంస్థలు పరిశ్రమలు ఎత్తివేస్తున్నారు. ఉపాధిహామీ వ్యవసాయ కూలీలు పనులు కుదిస్తున్నారు. పేదల పొట్టగొట్టి అంబానీ, ఆదాని వాళ్ళకి ఇస్తున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యంగంగా మాట్లాడని వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ రాష్టంలో విద్యకు సంబంధించిన వాటిని ఎన్ని ఏర్పాటు చేశారు. కాజీపేట లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయరు. కరీంనగర్ లో బండి సంజయ్ ఐఐటి ఇవ్వాలని స్వయంగా నేను చెప్పాను. అయినా ఇవ్వలేదు. మీరు ఏం ముఖము పెట్టుకొని ఓట్లు అడుగతారు. రాబోయే రోజుల్లో బిజెపి తో ఏం పని కాదు. ఉమ్మడి వరంగల్ జిల్లా కు కాంగ్రెస్ పార్టీ ఏమి చేస్తాదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో చెప్పారు. వ్యవసాయానికి సాగునీరు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ కు ఉక్కు ప్యాక్టరి, కోచ్ ఫ్యాక్టరీ, ఏదైనా ప్రాజెక్టు కు జాతీయ హోదా ఇచ్చారా? వరంగల్ జిల్లా అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. బిజెపి పార్టీ కి చాలా ప్రమాదకరమైన పార్టీ మేధావులు, బుద్ధి జీవులు ప్రజలు ఆలోచన చేయాలి. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని వరంగల్ పార్లమెంట్ ప్రజలను కోరుతున్నాను.

# ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు బైండోవర్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులను త్వరలో జరగబోయేపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి సంఘటనలు లా అండ్ ఆర్డర్ కు విఘాతం జరగకుండా ముందు జాగ్రత్తగా పలు సూచనలు చేసి స్థానిక ఎస్సై రాజు కుమార్ ఎలక్షన్ కోడ్ ఆంక్షలో ఉంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులను మండలంలోని తహసిల్దార్ జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్థానిక ఎస్సై రాజు కుమార్ వారి పోలీస్ బృందం ఆధ్వర్యంలో తహసిల్దార్ జాయింట్ సబ్ రిజిస్టర్ జగత్ సింగ్ ముందు హాజరు పరిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, పాక రమేష్, ఎర్రోళ్ల చైతన్య కుమార్, అంబాల రమేష్, కుర్ర చంద్రప్రకాష్, బి. తిరుపతిరావు, బి. రవి లను బైండ్ ఓవర్ చేయడమైనది.



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, రామనపల్లి, చెందిన బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు పి.ఏ.సి.ఎస్. వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, మాజీ ఉప సర్పంచ్ ఓదెలు, మాజీ మార్కెట్ డైరక్టర్ వెంకన్న, బి.ఆర్.ఎస్.యూత్ ప్రెసిడెంట్ శ్రీను.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి

## ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

**రామకిష్టయ్య సంగనభట్ల**

**9440595494**

**ధర్మపురి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**



చైత్ర మాస కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా శనివారం ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.

ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత:**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి,



మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం.

సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకాదులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు:**

శనివారం రామలింగేశ్వర దేవాలయ అంతర్గత ఈశాన్య గణపతికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్, మధు రామ శర్మ , బొజ్జా సంతోష్ శర్మ, రాజ గోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ , అర్చకులు విశ్వనాథం, సాయికుమార్ , భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

## చేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):





హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్ధన మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరయ్యారు. ఈ సందర్బంగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్ కడియం కావ్య గొప్ప విజయం సాధించాలని రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, రెవరెండ్ డాక్టర్ గోపు జయప్రకాశ్ రెడ్డి గార్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గణపతి ఉపనిషత్లతో అభిషేకం విశేషపూజలు, హారతి మంత్రపుష్పం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజామంటలు):**



సంకష్టహర చతుర్థి సందర్భముగ శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి అనుబంధ దేవాలయము అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్లతో అభిషేకం, విశేషపూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ముత్యాల శర్మ, స్థానిక వేదపండితులు మధు రామ శర్మ, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, అర్చకులు విశ్వనాథ శర్మ, సాయికుమార్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆదివాసి భూముల రికార్డులు మార్చుకున్న వారిపై చర్యలు తీసుకోండి

**లీగల్ నోటీసులు జారీ చేసినా స్పందించని రెవెన్యూ అధికారులు**

**తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ ఆరోపణ**

**జగిత్యాల/రాయికల్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** అన్యాయంగా గత ప్రభుత్వ, రాజకీయ నాయకుల అండదండలతో ఆదివాసి భూములు కాజేయాలని దొంగ తనంగా భూ మార్పిడి చేసుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన బాధితులను కలిసిన అనంతరం జగిత్యాలలో విలేఖరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో స్థానిక ఎమ్మెల్యే అండదండలతో మండల స్థాయి నాయకుని ఆధ్వర్యంలో రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో 176 సర్వే నంబర్ యందు జాడి భీమయ్య ( ఆదివాసీ ) భూమిని (7.13 ఎకరాలు ) అదే గ్రామానికి చెందిన గుడిగిల్లా సత్తయ్య అక్రమంగా రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని భూ మార్పిడి చేసుకున్నాడు అని ఆరోపించారు. 2018 లో ధరణి యందు ఇట్టి భూమిని తన పేరున నమోదు చేయించు కున్నారని అన్నారు. అట్టి విషయం తెలిసి బాధితులు తుడుం దెబ్బ నాయకుల సహాయంతో మండల స్థాయి నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు పోరాటం చేసినా లాభం లేక పోయిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం అయినా అట్టి అక్రమార్కులని చట్టపరంగా కఠినంగా శిక్షించి సంబందింత ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు.



ఇట్టి విషయంపై లీగల్ గా అడ్వకేట్ కిరణ్ కుమార్ చెక్రపాటితో నోటీసులు కూడ పంపడం జరిగిందన్నారు. అయినా ఇక్కడి అధికారుల్లో ఎలాంటి చలనం రావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మా ఆదివాసిలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తామని గుర్రాల రవీందర్ హెచ్చరించారు.

# హస్తం గుర్తుకే మన ఓటు వేసి ఎంపీగా జీవనన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**39 వార్డ్ లో ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి గెలుపు కాంక్షిస్తూ జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ 39 వార్డ్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగాకాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 సంక్షేమ పథకాలు (గ్యారంటీ కార్డ్), ప్రజలకు వివరిస్తూహస్తం గుర్తుకే మన ఓటు వేసి ఎంపీగా జీవనన్న ని మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నాయకులు గుమ్ముల అంజయ్య, బండారి విజయ్, పల్లికొండ రాజు, సిద్ధం సత్తయ్య, జుంబర్తి రాజు, పల్లికొండ కిషోర్, రావుల సాయి, వేములవాడ గంగాధర్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు



**గంగాధర ఏప్రిల్ 27 (ప్రజామంటలు)** కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొక్కుల రాజేశం తన భూమిని తన కొడుకు అజయ్ పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడానికి 10, 000 రూపాయల లంచం అడిగిన సబ్ రిజిస్ట్రార్ సురేష్ బాబు. ఆకుల అంజయ్య ద్వారా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో పనిచేస్తున్న కొత్తకొండ శ్రీధర్ కు లంచం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి.

## ఘనంగా భారాస ఆవిర్భావ దినోత్సవము



**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, బీర్పూర్ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, స్థానిక కౌన్సిలర్ శ్రీలత రాంమోహన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, శ్రీరాం భిక్షపతి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నరు.

## "అసలైన వీరనారీమణులు"

ఇండియా, పాకిస్తాన్ బోర్డర్
రాజస్థాన్ లోని బద్మేర్ లో 48ళ ఎండలో
విధి నిర్వహణలో నడి రోడ్డుపై ఆహారం తింటున్న
భారత ఆర్మీ మహిళా జవాన్ లు.
మీరు అభిమానించాల్సింది
మేకప్ లు వేసుకొని
అర్ధ నగ్న దుస్తుల్లో
డాన్సులు వేసే వారిని కాదు....
మీరు అభిమానించాల్సింది
భారత ఆర్మీ మహిళా జవాన్ లను
వీరు కదా అసలైన వీరనారీమణులు....
జై జవాన్...
జై హిందూ...
జై భారత్....





# జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** నిరంతరం ప్రజాసేవలో ఉండే తాటిపర్తి జీవన్ రెడ్డిని నిజామాబాద్ ఎంపీగా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరభవన్ లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు అందరు కలిసికట్టుగా ఉండి పనిచేయాలని కోరారు. నిజామాబాద్ ఎంపీ గా జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్మణ్ కుమార్ కోరారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, పిప్పరి అనిత, బండ శంకర్, మన్సూర్, గుంటి జగదీశ్వర్, మహంకాళి రాజన్న, ప్రభాకర్ రెడ్డి, రమేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**సికింద్రాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి, మాజీ ఎన్డీఎమ్ఏ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి కోరారు. శనివారం బేగంపేట లోని సనత్ నగర్ బీజేపీ ఆఫీస్ లో మర్రి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచారంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రచారం చేస్తున్న అంశాలన్నీ సోషల్ మీడియాలో వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలు, సానుభూతి పరులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ యువ నాయకులు మర్రి పురూరవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్, నాయకులు తారాచంద్, పి. నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, నర్సింగ్ యాదవ్, అంబాల ఈశ్వర్ బాబు, వంశీకృష్ణ, గుంటి సత్యనారాయణ, ఎం. రఘునాథ్ గౌడ్, సురేందర్ రెడ్డి, వికాస్, కే. నరేశ్, పార్శీ పరమేశ్ పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పిఆర్సి ప్రయోజనాలు వర్తింపజేయాలి

**పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** గత మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పిఆర్సి ప్రయోజనాలను వర్తింపజేయాలని పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కల్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి పదవి విరమణ అభినందన సభలో జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావు తో కలిసి మహేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.... జాలి మహేందర్ రెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులుగా ఎంతో సేవ చేశారని అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిఆర్ టియు టిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పిఆర్టియు బలోపేతానికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రెండవ పిఆర్సి ని 1-7-2023 నుండి అమలు చేయాలని పిఆర్సి ద్వారా వచ్చే గ్రాటివిటీ పెంపు కమిటేషన్ మార్చి మాసం నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని అదేవిధంగా గత పిఆర్సి లో నష్టపోయిన 2017 టిఆర్టి ఉపాధ్యాయులకు నాలుగు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి మండల బాధ్యులు బొమ్మకంటి శ్రీనివాస్, దన్నపునేని విజయరావు తదితరులు పాల్గొన్నారు.



# మే 3 న సి.ఎం. రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

**విప్, ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజామంటలు):** మే 3 న ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపెల్లి మండలం రాజరాంపల్లిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభకు సంబందించిన ఏర్పాట్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. అనంతరం విప్ మాట్లాడుతూ.... పెద్దపెల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్మపురి నియోజక వర్గంలోని రాజరాంపల్లిలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4 గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని, మిగిలిన రెండు గ్యారెంటీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని, గృహ లక్ష్మి పథకం కింద మన నియోజకవర్గానికి 3500ల ఇల్లు మంజూరు కావడం జరిగిందని, ఎన్నికల కోడ్ అనంతరం వాటిని అర్హులైన ప్రతి పేదవారికి అందజేస్తామని, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ పైన అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం జరిగిందని, దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెలో ఉండాలి అని రేవంత్ రెడ్డి బీజేపీ పార్టీని ఉద్దేశించి మాట్లాడం జరిగిందని, ధర్మపురి నియోజకవర్గానికి నీళ్లు దక్కకుండా చేసిందే హరీష్ రావు అని,కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్నప్పుడు ధర్మపురి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, బీజేపీ పార్టీ తరపున ఉన్న అభ్యర్థి ఎవరో కూడా ప్రజానీకానికి తెలీదని, ప్రజా కుటుంబం నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశి ని భారీ మెజారిటీతో గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 29 మంది మావోయిస్టుల ఎన్ కౌంటర్ పోలీస్ బలగాల ఏకపక్ష దాడి

**ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ - నారాయణపూర్ సరిహద్దు ఎన్‌కౌంటర్ పై సిడిఆర్వో సంచలన ప్రకటన**

**ఛత్తీస్‌గఢ్‌లోని కంకేర్ - నారాయణపూర్ సరిహద్దు దగ్గర ఏప్రిల్ 16వ తేదీన భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులను చంపేసాయని ప్రజా స్వామిక హక్కుల సంఘాల సమన్వయ సంస్థ (కో-ఆర్డినేషన్ ఆఫ్ డెమాక్రటిక్ రైట్స్ ఆర్గనైజేషన్ - సిడిఆర్ఓ) ఆరోపించింది.**



మావోయిస్టుల ఉద్యమాన్ని అంతం చేయడానికి బదులు, ఆదివాసీల జీవితాలను మెరుగుపరచడంలో చిత్తశుద్ధి ఉంటే కనక, సమాజంలోని పేద వర్గాలను మరింత పేదరికంలోకి నెట్టివేస్తున్న అభివృద్ధి నమూనాను ప్రభుత్వం అపి వేయాలని సిడిఆర్ వో సూచించింది.ప్రభుత్వ సంస్థలు ఈ మావోయిస్టుల హత్యను ఎన్‌కౌంటర్‌గా పేర్కొన్నప్పటికీ, భద్రతా దళాలకు ఎటువంటి నష్టం లేదా తీవ్రమైన గాయాలు కూడా లేకపోవడం, మరోవైపు 29 మంది మరణించడం చూస్తే ఇది ఏకపక్ష దాడి అని ఎవరికైనా అనుమానం కలుగుతుందన్నారు. సిడి ఆర్ వో సంస్థ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.2017 తరువాత జరిగిన అతిపెద్ద 'నక్సల్ వ్యతిరేక చర్య' గురించి ప్రధాన స్రవంతి మీడియాలో వచ్చిన నివేదికలు ఈ హత్యలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, ఇది ఎన్కౌంటర్ కాదని నిస్సందేహంగా నిరూపించాయని సిడీఆర్ ఓ పేర్కొంది. మృతుల్లో 15 మందికి పైగా మహిళలు ఉన్నారని వివిధ మీడియా పేర్కొందన్నారు. వీరిలో చాలా మంది గ్రామాల్లో నివసిస్తున్న మావోయిస్టుల కేడర్ అని, మావోయిస్టులకు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తూండవచ్చని పోలీసులు అంటున్నారు అయితే, నిరుపేద ఆదివాసీ మహిళలు భద్రతా బలగాల అకృత్యాలకు పదే పదే గురికావడాన్ని గతంలో చూసాం. ఉదాహరణకు, ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీన 8 గంటలపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు మరణించారు. మరణించిన వారిలో ఒకరు కమ్లీ కుంజమ్. కమ్లీకి చెవుడు వుందని, సరిగ్గా మాట్లాడలేదని ఆమె తల్లి సోమ్లీ చెబుతున్నారు. ఆమె మాటల్లో, "నా కుమార్తె వినలేదుబీ ఆమె చెవిటిది. ఆమె సరిగ్గా మాట్లాడలేదు కూడా. మావోయిస్టులకు ఎలా సహాయం చేస్తుంది?."మావోయిస్టులు సమాజంలోని అణగారిన వర్గాల తరపున సామాజిక కారణాలపై పోరాడుతూనే ఉన్నారు. పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్ ఘటనపై ప్రభుత్వ ఉద్దేశాల పట్ల సందేహాలను లేవనెత్తుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణంగా ప్రజలను, ముఖ్యంగా పేద ఆదివాసీలని గురించి పట్టించుకోవడం లేదని ఇది చూపిస్తుంది.ఆపరేషన్ గ్రీన్‌హంట్, సమాధాన్-ప్రహార్ లేదా కగార్ లాంటి సైనిక పరిష్కారం ద్వారా కొంతమంది మావోయిస్టులను చంపగలరేమో కానీ మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు. ఉద్యమాన్ని అంతం చేయడానికి బదులు, ఆదివాసీల జీవితాలను మెరుగుపరచడంలో చిత్తశుద్ధి ఉంటే కనక, సమాజంలోని పేద వర్గాలను మరింత పేదరికంలోకి నెట్టివేస్తున్న అభివృద్ధి నమూనాను ప్రభుత్వం అపి వేయాలి.

# కరెంటు పోవడం పరిపాటిఅయ్యింది

- అన్నం తింటుండగా రెండు సార్లు పోయింది
- రాష్ట్రంలో విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి
- ట్విటర్ (ఎక్స్)లో అడుగుపెట్టిన కేసీఆర్

**మహబూబ్‌నగర్ (ప్రజా మంటలు):** తెలంగాణలో కరెంటు పోవడం లేదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రతి రోజూ ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో తాను భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయిందని ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపారు. నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతోందని మాజీ ఎమ్మెల్యేలు ఆ సందర్భంగా తనతో చెప్పినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో చాలా విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని భారాస అధినేత విజ్ఞప్తి చేశారు.

**ట్విటర్ (ఎక్స్)లో అడుగుపెట్టిన కేసీఆర్**

భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ట్విటర్ (ఎక్స్)లో ఖాతా తెరిచి..సామాజిక మాధ్యమం ద్వారా మరింత చేరువయ్యారు. ఇప్పటి వరకు భారాస పార్టీ పేరుతో ట్విటర్ ఖాతా ఉంది. తాజాగా ఐఅఖీఃఖీూఖతీవబతిటవనిబి పేరుతో 'ఎక్స్' ఖాతా ప్రారంభించారు. సామాజిక మాధ్యమం ద్వారా తమ అభిమాన నేత అందుబాటులోకి రావడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణరాష్ట్ర ప్రజలకు భారాస పార్టీ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ మొదటి పోస్టు చేశారు.

# మూడోసారి మోడీనే గెలిపించాలి

- ఉగ్రవాద రహితభారతే లక్ష్యం
- పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు




**పోరుబందర్ (ప్రజా మంటలు):** వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

# ప్రచారంలో పురందేశ్వరి దూకుడు

**ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు**

**బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు**




**రాజమండ్రి,ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** ప్రచారంలో పురందేశ్వరి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు మారుతు న్నాయి. మోడీ నినాదం కూడా బాగా కలసి వస్తోంది. రాజమండ్రి సీటులో ఇప్పుడు ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరి దూసుకుపోతోంది. 'తూర్పు' ఆడబడుచుగా సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ బరిలో బీజేపీ తరపున అడుగుపెట్టారు. గోదావరి తీరంతో ఎన్టీఆర్‌కి ఉన్న అనుబంధం.. తూర్పుగోదావరి జిల్లాలో కమలానికి ఉన్న ఆదరణ కలగలిపి ఆమె విజయం నల్లేరుపై నడకేననే ధీమా వ్యక్తమవుతోంది. ఆ కుటుంబాన్ని వర్గవర్ణాలకు అతీతంగా అభిమానించే వాళ్లకు కొదువ లేకపోవడం.. మూడు పార్టీల పొత్తుతో వచ్చిన జోరు ఆ ధీమాకు కారణం కావచ్చు. దీంతో కులమతాలకతీతంగా రాజమహేంద్రి ఎన్టీఆర్ కూతురికి స్వాగతం పలుకుతోంది. జిల్లాలోని బీజేపీలో ఏదో తెలియని నైరాశ్యం అలముకుందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో జిల్లాలోని పార్టీలో వర్గపోరు నెలకొంది. ఇప్పటికీ రెండు మూడు వర్గాలుగా చీలిపోయి ఎవరి తీరు వారిదే అనే చందంగా పార్టీ ఉంది. అందరినీ ఓ దారికి తీసుకు రావడం ఇప్పుడు పురందేశ్వరి ముందున్న పెద్ద సవాల్. ఇదిలా ఉండగా ఎన్టీఆర్ కుటుంబానికి అన్ని వర్గాల్లోనూ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉండడం ఆమెకు అధిక శాతం కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. 1998లో గిరజాల వెంకటస్వామినాయుడు, తర్వాత ఎస్‌పీబీకే సత్యనారాయణను ఇక్కడి ప్రజలు పార్లమెంట్‌కి పంపించారు. సత్యనారాయణ కేంద్ర మంత్రిగా కూడా సేవలందించారు. 2014లో ఆకుల సత్యనారాయణ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా కమలం గుర్తుపై గెలు పొందారు. 1998లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు వంటి హేమాహేమీలు వాజ్‌పేయి ప్రభుత్వ సమయంలో బీజేపీలో చేరారు. కాకినాడలో పెద్ద సంఖ్యలో కవాతు నిర్వహించారు. 1984 నుంచి 2019 వరకూ జరి గిన పది లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా నుంచి బీజేపీ రెండు సార్లు ఎంపీలు ఢిల్లీకి వెళ్లారు. ఓసారి రాజమహేంద్రవరం నుంచి కమలం తరపున ఎమ్మెల్యే సారథ్యం వహించారు. పురందేశ్వరికి రాజకీయంగా తండ్రికి దగ్గ కూతురు అనే పేరుంది. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ సమయంలో ఎన్నో ప్రాధాన్యం ఉన్న పదవులను ఆమె కైవశం చేసు కున్నారు. ఆమె వాక్చాతుర్యం, శ్రమించే తత్వం చూసి ఆయా పార్టీల పెద్దలు కీలకమైన బాధ్యతలు అప్పగించారు. ఏ పార్టీలో ఉన్నా ఆమె తనకంటూ ఓ అస్థిరత సముపార్జించుకున్నారు. 2004లో బాపట్ల నుంచి తొలిసారి లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందారు. 2009లో విశాఖపట్నం నుంచి రెండో సారి ఎంపీగా ఎన్నికై మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో వాణిజ్యం, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధిశాఖ సహాయ మంత్రిగా సేవలందిం చారు. 2014లో బీజేపీలో చేరారు. అనతికాలంలోనే మహిళా మోర్చా ప్రధాన ప్రభారిగా, బీజేపీ ఒడిశా ఇన్‌చార్జి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇండిపెండెంట్ డైరెక్టర్ తదితర హోదాల్లో పనిచేశారు. 2023 జూలై 4న ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ బీజేపీలో తొలి మహిళా అధ్యక్షు రాలిగా రికార్డు సాధించారు. . రాజమహేంద్రవరం ఎంపీగా ఆమె గెలిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధికి నిధులు సునాయాసంగా తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ ఐదేళ్లలో పారిశ్రామికంగా, పర్యాట కంగా జిల్లా వెనకడుగు వేసిందనడంలో సందేహం లేదు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అంతంత మాత్రమే. పెద్ద ప్రాజెక్టులు కూడా ఏమీ మంజూరు కాలేదు. మరోవైపు ఆమె గతంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి సహాయ మంత్రిగా పని చేయడంతో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని స్థానిక బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. పురందేశ్వరిని రాజమండ్రి నుంచి పార్లమెంట్‌కి కచ్చితంగా పంపిస్తాం అని అంటున్నారు.

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

**నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా**


**99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది**

**అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు**

**పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు**

**మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంథం**

**పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్**




**అమరావతి,ఏప్రిల్27(ప్రజా మంటలు):** ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రోగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో



4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్దాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు

రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళ్లు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్‌ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం)

66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. ఆ మేనిఫెస్టో పాంప్లెట్ లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ ఫొటోలను చూపిస్తూ.. అప్పుడు అదే ముగ్గురితో, ఇప్పుడు అదే ముగ్గురితో కొత్త పాంప్లెట్‌ను ముద్రించి పంచుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హామీలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.

# ప్రచారంలో కారు జోరు..

## గెలుపు లక్ష్యంగా అప్రమత్తం అయిన నేతలు

## రైతులే ఎజెండగా ప్రణాళికా బద్ధంగా ప్రచారం



**నిజామాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. అసెంబ్లీలో ఓటమితో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. పార్టీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, గాలి అనిల్ కుమార్ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణెశ్‌గుప్తా, పార్టీ ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టారు. అటు జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జాజాల సురేందర్, గంప గోవర్ధన్ తదితరులు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు, ప్రత్యర్థి పార్టీల ప్రచారానికి దీటుగా ప్రచారం చేస్తున్నా బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విమర్శలు ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండు రాసిచ్చి ఐదేండ్ల పాటు మోసం చేశారన్న ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. ఇక జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా నాయకుల నుంచి పూర్తి స్థాయి సహకారం అందడం లేదని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. అందుకే ప్రచారం ముమ్మరం చేయలేక పోతున్నారనే వాదన వినిపిస్తున్నది. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. అయితే రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా హామీలు ఇచ్చి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో పదేళ్ల నాటికి, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ వెంట ప్రజలు నిలువాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని నాటి పాలకులు చెప్పారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా 24గంటలపాటు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తే ఇప్పుడు దానిని పడావు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతోందన్నారు. గతంలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎట్ల చేస్తదో ప్రజలు ప్రశ్నించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.

# మోపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

## ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి





**నల్లగొండ,ఏప్రిల్27 (ప్రజా మంటలు):** బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్ల మూకలు ఓ లెక్క కాదన్నారు. నల్లగొండలో పార్టీ నాయకులు కోటిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర నాయక్‌తో కాలిసి బీఆర్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్టాన్ని సాధించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు పాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కార్‌లో పచ్చని పంటలతో కలకలలాడే భూములు బీడుగా మారాయని విమర్శించారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ జీవితంలో నిజాలు మాట్లాడలేదని ఫైర్ అయ్యారు.

# రైతుల ఆగ్రహం చూస్తారు : బిఆర్ఎస్ నేతల విమర్శలు

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని స్థానిక బిఆర్ఎస్ నేతలు అన్నారు. సాగుకు సరిపడా నీరు, కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల పాలయ్యారు అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నరు. దీంతో రేవంత్ ప్రభుత్వంపై రైతులు గుర్రుగా ఉన్నారు. రేవంత్ రెడ్డికి ఓటేసినందుకు ఇప్పుడు బాధపడుతున్నామని రైతులు పేర్కొంటున్నారని వారు అన్నారు. ఈ ఎన్నికల్లో వీరంతా మళ్లీ బిఆర్ఎస్‌కు ఓటేస్తారని అన్నారు.నాగర్‌కర్నూల్‌లో వీరు మాట్లాడుతూ.. ఉన్న వడ్లను కొనేందుకు దిక్కు లేదు. ఇక బోనస్ ఎవడిస్తడు. వడ్లన్నీ కుప్ప పోస్తే అవి వర్షానికి తడిసిపోయాయి. వాటిని కొనేతోడే లేడు.. బోనస్ ఎక్కడుంది..? ఎంత ఎండిపోతే అంత నయమనిపిస్తుంది. రుణమాఫీ జోలికి పోతే కొట్టేటట్టు ఉన్నారు. రుణమాఫీ అడిగితే వాళ్లు చెప్పుతో కొట్టడం కాదు.. రేవంత్‌కు ఓటు వేసినందుకు మా చెప్పుతో మేం కొట్టుకోవాలి. రైతులను రేవంత్ మోసం చేసిండు. మనషులు చనిపోతే కనిపిస్తరు.. అదే దేవుళ్లు చనిపోతే కనిపించరు.. కాబట్టే రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేసి కాలం గడుపుతున్నారని వారు పేర్కొన్నారు.

# నగరంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్,ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో ప్రచారపర్వాన్ని పరుగెత్తించేలా.. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం నియోజకవర్గాల వారీగా, పలు డివిజన్లకు సమన్వయకర్తలను నియమించారు. జూబ్లీహిల్స్ కుషేక్‌అబ్దుల్లాసోహైల్‌ను, సికింద్రాబాద్‌కు రాజీవ్‌సాగర్‌ను, అంబర్‌పేటకు దాసోజు శ్రవణ్‌ను, సనత్‌నగర్‌కు వెంకట్‌రెడ్డిని, ముషీరాబద్‌కు పీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీ సలీమ్‌లను, నాంపల్లికి మహమూద్ అలీ, ప్రభాకర్‌రావులను, ఖైరతాబాద్‌కు ఎంఎన్ శ్రీనివాస్‌ను నియమించారు.డివిజన్లకు: వెంకటేశ్వర కాలనీ- మన్నె కవితారెడ్డి, ఖైరతాబాద్-మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ - వెంకటేష్, బంజారాహిల్స్ - విప్లవ్‌కుమార్, హిమాయత్‌నగర్-హేమలత, బాబుయాదవ్, సోమాజిగూడ - ఆశిష్ యాదవ్.

# సికింద్రాబాద్ లో కాంగ్రెస్ నేతల ప్రచారం

## దానం నాగేందర్ కు మద్దతుగా నేతల పాదయాత్ర



**సికింద్రాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ నాయకులు ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పనులను వివరిస్తూ, కరపత్రాలను పంచిపెట్టారు. మహ్మదీయ మజీద్, సూరాని మజీద్, బిపాషా మజీద్ ల వద్ద ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జీ గంటరాజు సాగర్, ఎండీ. జాఫర్, యూసుఫ్, నాగభూషణం, సుదర్శన్, రమేశ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## దహన సంస్కారానికి ఆర్థిక సహాయం చేసిన ఆపద్బాంధవుడు తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం మరణించినటువంటి కందుకూరి ఆంజనేయులు పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారానికి ఆర్థిక సహాయం చేసిన ఆపద్బాంధవుడు రమేష్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.... ఆ భగవంతుడు పేదలకు తోసిన సహాయం చేయడం కోసమే నన్ను నడిపిస్తున్నాడని ఎల్కతుర్తి మండలంలోని ప్రతి నిరుపేదల కు అండగా ఉంటానని చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబాలకు ధైర్యాన్ని ప్రసాదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, ఎల్కతుర్తి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్, రమేష్ చారి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

## బిఆర్ఎస్‌ను వీడిన కోనేరు కుటుంబం

## కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని బ్రదర్స్



**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్27 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన క్రమంలో ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా.. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని పనిచేసిన విషయం తెలిసిందే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో కోనేరు చిన్ని చేరారు. అయితే బీఆర్ఎస్‌లో చేరే ముందు కీలక పదవులు ఇస్తానని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి పదవులు ఇవ్వక పోవడంతో గులాబీ పార్టీపై కోనేరు చిన్ని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఆ పార్టీని కోనేరు బ్రదర్స్ వీడారు. బీఆర్ఎస్ పెద్దల వైఖరి నచ్చక కాంగ్రెస్‌లో చేరినట్లు కోనేరు బ్రదర్స్ తెలిపారు. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మధ్యాహ్నం సుమారు 100మంది నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని.. తమ జిల్లాను సైతం సంపూర్ణంగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకంతోనే తాము ఈ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు.

# మాటలకే పరిమితమైన కాంగ్రెస్ గ్యారెంటీ లేని 6 గ్యారెంటీలను నమ్మకండి

## ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న డా. బోగ శ్రావణి

## జాబితాపూర్ వెల్దుర్తి గ్రామస్తులతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ వెల్దుర్తి గ్రామాలలో స్థానిక గ్రామస్తులు, మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాటలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమయ్యాయని, 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలు మోసం చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తింది. రైతులకు బోనస్ ఎక్కడ పోయిందని వివాహానికి తులం బంగారం ఎక్కడుందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు గ్రహించాలని మోసం చేస్తున్న పార్టీని గెలిపించకుండా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నిజామాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నది అన్ని రంగాలలోనూ మహిళల సాధికారత కోసం మహిళలు స్వయంగా నిలదొక్కుకోవడం కోసం విశేషమైన కృషి చేస్తున్నది మహిళా స్వయం సహకార బృందాల సభ్యులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి చిత్తశుద్ధితో కష్టపడుతున్నది కేంద్ర ప్రభుత్వం మన నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా మహిళలకు గత ఐదేళ్లలో రూపాయలు 6,382 కోట్ల రుణాల పంపిణీ జరిగింది. ప్రతి పేదింటి మహిళలకు సొంత ఇల్లు ఉండాలన్నది బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యం కోసం ఇప్పటిదాకా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, అరిగెల శ్రీకాంత్, శెట్టి రవి,కుసరి మహేష్, బొక్కల కిషన్, సంతోష్, బోగ నరేష్, రాగి నరేష్, బొమ్మెన శ్రీనివాస్ మరియు బిజెపి సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సి.ఎం. రేవంత్ రెడ్డి పర్యటన

## కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి





**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మే నెల 1 వ తేదీన కోరుట్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తో కలిసి హెలిప్యాడ్ స్థలాన్ని, మీటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. నిజామాబాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే నెల 1 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుట్లకు రానున్నారని, రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు నిజం షుగర్ కర్మాగారం తెరిపించేందుకు శ్రీధర్ బాబు నేతృత్వంలో ఇప్పటికే ఫ్యాక్టరిని సందర్శించడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు చక్కర ఫ్యాక్టరిని తెరిపిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుట్ల పర్యటనకు జగిత్యాల జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎండ తీవ్రత దృష్ట్యా ట్రాఫిక్ కానిస్టేబుల్ మంచినీటి బాటిల్స్ వితరణ

## అభినందించిన పలువురు స్థానికులు



**హనుమకొండ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జిల్లాలో భానుని ఉగ్రతాపం రోజురోజుకు 45లీ డిగ్రీలకు పెరిగిపోవడంతో ఒక కానిస్టేబుల్ వితరణ అందరిని ఆకట్టుకుంది. హనుమకొండ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ గంగాధరి రమేష్ (పిసి నెం 2114) తను విధులు నిర్వహిస్తున్న క్రమంలో పాదాచారులకు, బల్దియా సిబ్బందికి, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకి తన వంతు సహాయంగా శీతల పానీయాలు, మంచినీటి బాటిల్స్ వితరణ చేశారు. రమేష్ మాట్లాడుతూ.... తాను తోటి వారికి ఇటువంటి సహాయ సహకార కార్యక్రమాలు ప్రతిరోజు వీలైనంతగా శక్తి కొలది చేస్తుంటానని తెలిపారు. పలువురు స్థానికులు ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ ను అభినందించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com